మువ్వన్నెల రెపరెపలు


బుచ్చిరెడ్డిపాళెం: విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న చైర్‌పర్సన్ సుప్రజ


టీపీగూడూరు: విద్యాసామగ్రి అందజేస్తున్న గిరీష్‌రెడ్డి


కొడవలూరు: ఏఎంసీ కార్యాలయంలో..


కొడవలూరు: బహుమతులందజేస్తున్న బాబునాయుడు


ముత్తుకూరు: కృష్ణపట్నం పోర్టులో..

స్వాతంత్య్ర దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి, కోవూరు నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు తదితర చోట్ల త్రివర్ణ పతాకం రెపరెపలాడింది.

వెంకటాచలం: మండలంలోని కాకుటూరులో ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీ (వీఎస్‌యూ)లో వీసీ జీఎం సుందరవల్లి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆమె మాట్లాడుతూ స్వాతంత్య్రం కోసం పోరాడిన వారిని ఎప్పటికీ మర్చిపోవద్దని తెలియజేశారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. వెంకటాచలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ టి.కృష్ణ, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ మందా కవిత జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ రమేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు. ఇంకా ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, సర్వేపల్లి, పూడిపర్తి, నిడిగుంటపాళెం తదితర పాఠశాలల్లో కార్యక్రమాలు జరిగాయి.

మనుబోలు మండలంలో..

మనుబోలు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుండాల వజ్రమ్మ, జెడ్పీటీసీ చిట్టమూరు అనితమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై అజయ్‌కుమార్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శివకృష్ణయ్య, మనుబోలు, పిడూరుపాళెం, గురివిందపూడి, అక్కంపేట, చెర్లోపల్లి, కొమ్మలపూడి పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు కంచి పద్మమ్మ, ఏడెం మమతారెడ్డి, నారపరెడ్డి జాంబవతమ్మ, మన్నెమాల సమతమ్మ, చేడిమాల శ్రీలత, బందిల వేణుగోపాల్ జాతీయ జెండాను ఎగురవేశారు. అంబేడ్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బొమ్మిరెడ్డి మధుసూదన్‌రెడ్డి స్వీట్ బాక్స్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మండల ఉపాధ్యక్షుడు వెంటకరమణారెడ్డి, ఎంపీటీసీ రాజేశ్వరమ్మ, ఈఓపీఆర్డీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తుకూరు మండలంలో..

ముత్తుకూరు: అదానీ కృష్ణపట్నం పోర్టులో సీఈఓ జీజే రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సెక్యూరిటీ గార్డుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గండవరం సుగుణ, ఎంపీడీఓ ప్రత్యూష, రెవెన్యూ కార్యాలయం ఎదుట తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బూదూరు లక్ష్మి, ఉప సర్పంచ్ అనితారెడ్డి, మత్స్య కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ బాలసుబ్రహ్మణియన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శివకృష్ణారెడ్డి జాతీయ జెండాన్ని ఎగురవేశారు. మండలంలోని సచివాలయాల వద్ద సర్పంచ్‌లు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు కార్యక్రమాలు నిర్వహించారు.


మనుబోలు: అక్కంపేట గ్రామ పొలాల్లో జాతీయ జెండాలతో ఉపాధి కూలీలు

పొదలకూరు మండలంలో..

పొదలకూరు: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. జెడ్పీటీసీ తెనాలి నిర్మలమ్మ, వైస్ ఎంపీపీ సోమా అరుణ, ఎంపీడీఓ టి.నగేష్‌కుమారి, ఏఓ సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీలు జి.లక్ష్మీకల్యాణి, జి.శ్రీనివాసులు, కె.రామిరెడ్డి, చెంచమ్మ, కో–ఆప్షన్ సభ్యుడు దస్తగిరి పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కె.వీరవసంతరావు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ జి.సంగమేశ్వరరావు, ఎస్సై ఎస్‌కే కరిముల్లా, మహ్మదాపురం పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ ఎం.రమేష్, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ శివనాయక్, ఏఓ వాసు, అగ్రికల్చర్ కాలేజీలో ప్రిన్సిపల్ ఒ.వెంకటేశ్వర్లు జెండాను ఎగురవేశారు. పొదలకూరు ఒకటో సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, సెక్రటరీ అల్లాభక్షు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెంలో..

బుచ్చిరెడ్డిపాళెం: స్థానిక డీఎల్‌ఎన్‌ఆర్ పాఠశాల, నగర పంచాయతీ కార్యాలయంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్‌స్టేషన్, సామాజిక ఆరోగ్య కేంద్రం, ఇంకా మండలంలోని జొన్నవాడ, పెనుబల్లి, మునులపూడి, కట్టుబడిపాళెం, వవ్వేరు, పంచేడు, దామరమడుగు, రేబాల, ఇస్కపాళెం, నాగమాంబపురం, మినగల్లు, చెల్లాయపాళెం, కళయకాగోల్లు, నెహ్రూనగర్, సచివాలయాల్లో కార్యక్రమాలు జరిగాయి. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమాల్లో కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. స్థానిక రెయిన్‌బో పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ కె.ప్రవీణ్‌కుమార్, డిప్యూటీ మేనేజర్లు జి.శ్రీహరి, యజ్ఞ నారాయణ, డైరెక్టర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

కొడవలూరు మండలంలో..

కొడవలూరు: మండలంలోని నార్తురాజుపాళెంలో ఉన్న ఏఎంసీ కార్యాలయంలో కోవూరు ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఉన్నత శ్రేణి కార్యదర్శి కె.గిరిబాబు, కార్యదర్శి కె.జగదీష్‌బాబు, యూడీసీ పి.ఎడ్వర్డ్, సూపర్‌వైజర్లు పి.సురేష్, టి.కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

➡ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో పెనుబల్లి బాబునాయుడు జెండాను ఎగురవేశారు. నా భూమి – నా దేశంపై నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల విజేతలకు బహుమతులందజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ పి.గుణశేఖర్, ప్రిన్సిపల్ వి.అనిల్‌కుమార్, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ పి.రవికుమార్ పాల్గొన్నారు.

➡ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఈ.రమాదేవి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం, నార్తురాజుపాళెం హయగ్రీవ పాఠశాలలో డైరెక్టర్ జలుమూడి సుజాత, రామాపురంలోని యూపీ పాఠశాలలో హెచ్‌ఎం ఎస్‌కే గౌస్‌బాషా, గౌతమ్‌నగర్‌లో సర్పంచ్ నాగిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

ఇందుకూరుపేట మండలంలో..

ఇందుకూరుపేట: మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఇందుకూరుపేట రూరల్ బ్యాంక్ చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ గంధళ్ల శంకరయ్య, ఎంపీడీఓ నాగేంద్రబాబు తదితరులు పాల్గొని జెండా వందనం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో డీటీ బషీర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాజ్‌కుమార్, కొత్తూరు విద్యుత్ శాఖ ఏడీ కార్యాలయంలో ఏడీ సునీల్, పల్లిపాడు పినాకినీ సత్యాగ్రహ ఆశ్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపల్ రమేష్, డీకే డబ్ల్యూ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ రావిప్రోలు చంద్రశేఖర్ జెండా వందనం చేశారు. పల్లిపాడు ప్రభుత్వ పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు కొమరిక వైఎస్సార్‌సీపీ నాయకుడు గూడూర ప్రభాకర్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

➡ కొత్తూరు జీవీకే చిన్మయ విద్యాలయంలో ఇందుకూరుపేట ఎస్ఐ జె.కుమార్, 24 ఆంధ్రా ఎన్‌సీసీ బెటాలియన్ సిబ్బంది సందీప్‌సింగ్ జాతీయ జెండాను ఎగురవేశారు. కరస్పాండెంట్ హరి, ప్రిన్సిపల్ జీవీఆర్ మూర్తి, టీచర్లు పాల్గొన్నారు.

కోవూరు మండలంలో..

కోవూరు: మండలంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కోవూరు పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, హెచ్‌ఎం ఎస్.నరసింహమూర్తి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

➡ కోవూరు శాంతినగర్‌లోని పడుగుపాడు సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సొసైటీ సీఈఓ గోవర్ధన్‌రెడ్డి, కమిటీ సభ్యులు గున్నం జనార్దన్, అంబటి ప్రసాద్ పాల్గొన్నారు.

విడవలూరులో..

కోవూరు(విడవలూరు): మండలంలో జరిగిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పూండ్ల అచ్యుతరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ నవీన్‌కుమార్ రెడ్డి, నాయకులు పాశం శ్రీహరిరెడ్డి, ఎంపీపీ భవానమ్మ, సర్పంచ్ ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అమరవీరుల స్మారకార్థం మొక్కలు నాటారు. విడవలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేడుకలు నిర్వహించారు.

టీపీగూడూరు మండలంలో..

తోటపల్లిగూడూరు: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హమీద్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, తోటపల్లిగూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు కావల్‌రెడ్డి హరిశ్చంద్రారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. కార్యక్రమాల్లో ఎంపీడీఓ హేమలత, జెడ్పీటీసీ సభ్యులు ఎంబేటి శేషమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు మన్నెం చిరంజీవులగౌడ్, మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, ఎంపీటీసీ సభ్యుడు రాయపు శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

➡ పాపిరెడ్డిపాళెం గ్రామంలో ఏఎంఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత ఆల్తూరి గిరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. తిరవళ్లూరు ఈశ్వరయ్య పాల్గొన్నారు.


ముత్తుకూరు: మండల పరిషత్ కార్యాలయం వద్ద..


వెంకటాచలం: వీఎస్‌యూలో మాట్లాడుతున్న వీసీ


వెంకటాచలం: ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో..


మనుబోలు: వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు


కొత్తూరులో..


పొదలకూరు: రెవెన్యూ కార్యాలయం వద్ద..


ఇందుకూరుపేట మండల పరిషత్ కార్యాలయంలో..


కోవూరు సొసైటీలో..


బుచ్చిరెడ్డిపాళెం: రెయిన్‌బో స్కూల్లో..


పొదలకూరు: మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ


క్లుప్తంగా

పారిశుధ్య సిబ్బందికి సన్మానం



ముత్తుకూరు: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ముత్తుకూరు పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించే సిబ్బందిని మంగళవారం ఘనంగా సన్మానించారు. నా భూమి – నా దేశం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ బూదూరు లక్ష్మి, ఉపసర్పంచ్ అనితారెడ్డి, కార్యదర్శి చక్రం వెంకటేశ్వర్లు, సచివాలయ ఉద్యోగులు, నాయకులు కె.లక్ష్మణరెడ్డి తదితరులు పంచాయతీ కార్యాలయంలో సిబ్బందిని శాలువాలు, పూలమాలలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు.

పేద విద్యార్థులకు చేయూత


నగదు అందజేస్తున్న నరసింహులురెడ్డి

కోవూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు తనవంతు చేయూతనందిస్తానని కోవూరు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి తెలిపారు. కోవూరు కేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయన జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏడాది పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి ఆర్థిక సాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన పి.సమీర, టి.వెంకటేష్, కె.సూర్యకు రూ.10 వేల వంతున నగదు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీటీసీలు సుప్రజ, రాజేశ్వరి, మహాలక్ష్మి, ఎంపీడీఓ శ్రీహరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలను స్మరించుకుందాం

కొడవలూరు: స్వాతంత్య్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవల్సిన బాధ్యత అందరిపై ఉందని డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు అన్నారు. మండలంలోని గండవరం అల్ఫా మెరైన్ రొయ్యల పరిశ్రమలో మంగళవారం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరిశ్రమలోని మాజీ సైనికులను ఆయన ప్రత్యేకంగా అభినందించి మాట్లాడారు. మాజీ సైనికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న పరిశ్రమ యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరి కళ్యాణి, రొయ్యల పరిశ్రమ ఎండీ సుధాకర్ యాదవ్, డైరెక్టర్ విడవలూరు మస్తాన్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.


వేడుకల్లో పాల్గొన్న చలపతిరావు

అధికారులకు అవార్డులు


మంత్రి రాంబాబు చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న వెంకటాచలం తహసీల్దార్ కృష్ణ


సుబ్బయ్య, ఇందుకూరుపేట తహసీల్దార్


పద్మజ, కోవూరు తహసీల్దార్


శ్రీకాంత్‌రెడ్డి, మనుబోలు డీటీ


మాచిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి, సేవానాథం ట్రస్ట్


లలిత, ఏపీఎం, బుచ్చిరెడ్డిపాళెం


వేణుగోపాల్‌రెడ్డి, ఎంఈఓ, టీపీగూడూరు

సర్వేపల్లి, కోవూరు నియోజకవర్గాలకు చెందిన పలువురు అధికారులు అవార్డులు అందుకున్నారు. మంగళవారం నెల్లూరులోని పోలీస్ కవాతు మైదానంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి అంబటి రాంబాబు చేతుల మీదుగా పలువురు అవార్డులు స్వీకరించారు.

➡ మనుబోలు: వివిధ సేవా కార్యక్రమాల ద్వారా గుర్తింపు పొందిన సేవానాథం ట్రస్ట్ వ్యవస్థాపకుడు మాచిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఆయన పర్యావరణ పరిరక్షణ, పేద విద్యార్థులు, అనాథలకు చేయూత, గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం, యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

➡ బుచ్చిరెడ్డిపాళెం: వెలుగు ఏపీఎం లలిత అవార్డు స్వీకరించారు. ఆమెను పీడీ సాంబశివరావు, పలువురు ఏసీలు, ఏపీఎంలు, సీసీలు అభినందించారు.


రామకృష్ణారెడ్డి, సీఐ, కోవూరు

సర్వేపల్లిలో 9 వార్డులు ఏకగ్రీవం

పొదలకూరు: పంచాయతీ వార్డుల ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని పొదలకూరు మండలంలో మూడు, మనుబోలులో మూడు, ముత్తుకూరులో రెండు, వెంకటాచలంలో ఒకటి, టీపీగూడూరులో రెండు పంచాయతీ వార్డుల ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. నామినేషన్ల ఉపసంహరణల తర్వాత ఎన్నికల అధికారులు ఏకగ్రీవమైన వార్డులను ప్రకటించారు. పొదలకూరు మండలంలో బిరదవోలు, దుగ్గుంట, విరువూరు, ముత్తుకూరు పోలంరాజుగుంట, దువ్వూరువారిపాళెం, వెంకటాచలం మండలంలో కురిచెర్లపాడు, టీపీగూడూరు మండలంలో కోవెరపాళెం, పేడూరు, మనుబోలు మండలంలో చెర్లోపల్లి పంచాయతీ వార్డులు ఏకగ్రీవమయ్యారు. కాగా మడమనూరు, బండేపల్లి వార్డులకు ఈనెల 19న ఎన్నికలు జరుగుతాయి. మొత్తం 11 వార్డులకు గానూ 9 ఏకగ్రీవం కావడం విశేషం. దీంతో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి పరుగులు

నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. ఫలితంగా స్థానిక ఉప ఎన్నికల్లో అత్యధిక సంఖ్యలో ఏకగ్రీవాలయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేపట్టిన పనుల వల్ల ఇతర పార్టీల నుంచి పోటీ చేసేందుకు కూడా ముందుకు రాలేని పరిస్థితి నెలకొంది. స్థానిక రాజకీయాల్లో చక్రం తిప్పే పేరున్న పంచాయతీల్లో సైతం వార్డు సభ్యుల ఉప ఎన్నికల్లో సింగిల్ నామినేషన్ దాఖలు కావడం విశేషం.

ఇన్‌చార్జి ఎంఈఓగా శేషాద్రివాసు

పొదలకూరు: ఇన్‌చార్జి ఎంఈఓగా మనుబోలు ఎంఈఓ శేషాద్రివాసు మంగళవారం పొదలకూరులో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఉన్న రెగ్యులర్ ఎంఈఓ సురేఖ దీర్ఘకాలిక సెలవుపై విదేశాలకు వెళ్లడంతో శేషాద్రివాసును ఇన్‌చార్జిగా నియమించారు. కాగా రెండో ఎంఈఓ శోభనాద్రి కూడా సెలవుపై ఉన్నారు. ఆయన త్వరలో తిరిగి బాధ్యతలు తీసుకోనున్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

ఇందుకూరుపేట: మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని ఇందుకూరుపేట ఎస్సై రాజ్‌కుమార్ హెచ్చరించారు. మండలంలోని మొత్తలు, ఆరోమైలు సెంటర్లలో మంగళవారం ఆయన డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. వాహనదారులు నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.1.13 కోట్లతో రోడ్డు నిర్మాణం


సిమెంట్ రోడ్డు నిర్మాణం

పొదలకూరు: గుంతలతో ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని స్థితిలో ఉన్న మండలంలోని మొగళ్లూరు రోడ్డుకు మోక్షం కలిగింది. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గ్రామస్తుల కలను సాకారం చేశారు. ఈ గ్రామం మీదుగా ఊసపల్లి, అంకుపల్లి, పులికల్లు, వెంకటాపురం, పర్వతాపురం, వావింటపర్తి ప్రజలు వెళ్తుంటారు. తారురోడ్డు చాలని స్థానికులు గత ప్రభుత్వంలో కోరారు. గ్రామస్తుల కోసం మంత్రి ఏకంగా రూ.1.13 కోట్లతో సిమెంట్‌రోడ్డును వేయించారు. దీంతో ఇన్నేళ్లుగా గ్రామస్తులు ఎదుర్కొన్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. సిమెంట్ రోడ్డు నిర్మించాలనే ఉద్దేశంతోనే రోడ్డు నిర్మాణంలో కొంత జాప్యం జరిగినట్లు తెలుస్తోంది. మంత్రి కాకాణికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.